

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 17 నవంబర్ 2024 4 పేజీలు




### గ్రూప్ 3 పరీక్షలకు సర్వం సిద్ధం

## ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

### - ఈ నెల 17,18న గ్రూప్ 3 పరీక్షలు

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి బ్యూరో**

తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమీషన్ ఈ ఆది, సోమవారాల్లో నిర్వహించబోతున్న గ్రూప్ - 3 పరీక్షకు కామారెడ్డి పట్టణంలో 20 సెంటర్లలో 8268 మంది అభ్యర్థులు పరీక్ష రాయబోతున్నారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాను తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహణకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా నోడల్ అధికారిగా, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి పోలీస్ నోడల్ అధికారిగా, డా.కె.విజయ్ కుమార్ రీజనల్ కో ఆర్డినేటర్ గా, (మిగతా 2లో)



### ఆర్మూర్‌లో చీకటి శక్తుల

## ఆటలు సాగనివ్వను..

### - ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకునేది లేదు
### - ఆర్మూర్ నాది..."కిసికూ నహి చోడుంగా"
### హెచ్చరించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..



**సూర్య ఆర్మూర్ ప్రతినిది**

ఆర్మూర్ నియోజకవర్గంలో చీకటి శక్తుల ఆటలు సాగనివ్వనని , ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హెచ్చరించారు. ఆర్మూర్ మేరాహై కిసీకూ నహి చోడుంగా అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టు (మిగతా 2లో)



### దైనందిన జీవితంలో

## క్రీడలను భాగం చేసుకోవాలి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య, నిజామాబాద్**

ఆరోగ్య రక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ దైనందిన క్రీడలను జీవితంలో భాగంగా మల్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ మాస్టర్స్ బాడ్మింటన్ టోర్నమెంట్-2024 క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం దైనందిన కార్యకలాపాలలో నిమగ్నమై ఉండే వివిధ వర్గాల వారికి మానసికోల్లాసానికి అందించేందుకు క్రీడలు ఉపకరిస్తాయని అన్నారు. ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. నేటి తరం ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యతను ఇస్తూ క్రీడలు, వ్యాయామాలు, యోగా వంటి అభిరుచులను అలవర్చుకుంటున్నారని, ఇది ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు అందిస్తానని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందులో భాగంగానే సిఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీ (మిగతా 2లో)




## వైభవంగా శ్రీవారి స్నపన తిరుమంజనం

**సూర్య,భీమ్‌గల్**

లింబాద్రిగుట్ట లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ అర్చకులు స్వామి వారికి స్నపన తిరుమంజన కార్యక్రమంను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ భగవత్ క్రియలో భాగంగా అర్చకులు పదవ రోజున శేషహోమంను నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులను పల్లకిలో పుష్క రణి వరకు మంగళ వాయిద్యాలతో(మిగతా 2లో)





### వైద్యుల నిర్లక్ష్యంతో

## ఓ పసికందు మృతి

### - కుటుంబ సభ్యుల ఆందోళన

**సూర్య కామారెడ్డి**

వైద్యుల నిర్లక్ష్యంతో ఓ పసికందు లోకం చూడకుండానే కడుపులోనే మృతి చెందిన ఘటన కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రామారెడ్డికి చెందిన రాధకు ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లికి చెందిన శేఖర్ తో వివాహమైంది. మొదటి కాన్పులో(మిగతా 2లో)



# గ్రూప్ 3 పరీక్షలకు సర్వం సిద్ధం ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**(మొదటి పేజీ తరువాయి)**

డా.వి.శంకరయ్య అసోసియేట్ రీజనల్ కో ఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్నారు. 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 21 మంది అబ్జర్వర్లు, ఒక స్పెషల్ అబ్జర్వర్, నలుగురు రూట్ ఆఫీసర్లు, 63 మంది బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు, 360 మంది ఇన్విజిలేటర్లు, జిల్లా యంత్రాంగం నుంచి నలుగురు జాయింట్ రూట్ ఆఫీసర్లు, 10 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 93 మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, 100 మందికి పైగా పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారు. గ్రూప్ 3 పరీక్షకు మూడు పేపర్లు ఉంటాయి. 1వ పేపర్ 17 నవంబర్ 2024 న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గం ల వరకు, 2 వ పేపర్ 17 నవంబర్ 2024 న మధ్యాహ్నం 3:00 నుండి 5:30 గం ల వరకు, 3 వ పేపర్ 18 నవంబర్ 2024 న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గం ల వరకులి ఉంటుందని తెలిపారు.

- అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోనికి ఉదయం పరీక్షకు 8.30 కు మధ్యాహ్నం పరీక్షకు 1.30 కి అనుమతిస్తారు. కనుక అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని తెలిపారు.
- ఉదయం పరీక్షకు 9:30 కు మధ్యాహ్నం పరీక్షకు 2.30 కు పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేస్తారు. తర్వాత ఒక్క నిముషం ఆలస్యమైనా అభ్యర్థులను లోనికి అనుమతించరు.

**అభ్యర్థులకు సూచనలు**

అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, బ్లాక్/ బ్లూ బాల్ పాయింట్ పెన్ తీసుకురావాలి. ఏదేని ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్/ డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డు/ పాన్ కార్డ్/పాస్ పోర్ట్ etc.) తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలి. హాల్ టికెట్ పై కలర్ ఫోటో అతికించుకోవాలి. ఒకే హాల్ టికెట్ ను మూడు పరీక్షలకు ఉపయోగించాలి.

పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్ లు, క్యాలిక్యులేటర్లు, పర్సులు, ఇతర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. అభ్యర్థులు చెప్పులు వేసుకొని రావాలి. బూట్లకు అనుమతి లేదు.

అభ్యర్థి వివరాలు ముద్రించబడిన OMR పత్రంపై నలుపు/ నీలం బాల్ పాయింట్ పెన్నుతో బబ్లింగ్ చేయాలి.

పరీక్షకు బయోమెట్రిక్ అటెండెన్స్ (వేలి ముద్రలు), ఫోటో తీసుకోవడం ద్వారా హాజరు నమోదు చేస్తారు. చేతి వేళ్ళకు మెహెంది, టాటూలు పెట్టుకోవద్దు. చేతికి అవి ఉంటే బయోమెట్రిక్ పరికరం హాజరు గుర్తించదు.

- పరీక్ష వేళలో ప్రతీ అరగంటకొకసారి "బెల్" కొట్టిస్తారు. పరీక్ష పూర్తయ్యే వరకు వరకు ఎవరినీ బయటకు వదలరు. పరీక్ష పూర్తయిన తర్వాత అభ్యర్థులు తమ ప్రశ్నాపత్రాలను వెంట తీసుకెళ్లాలి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలంలోని మాణిక్ భండార్ లో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం సందర్శించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి,ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు,రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు.ఎక్కడ కూడా తరుగు, కడ్తా పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంట,వెంట ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని



హితవు పలికారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు.ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 తో పాటు బోనస్ రూపేణా ప్రభుత్వం రూ.500 చొప్పున చెల్లించనుంది తెలిపారు.మద్దతు ధర బ్యాంకు ఖాతాలలో జమ అయిన వారం పది రోజుల అనంతరం బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని కలెక్టర్ రైతులకు సూచించారు.యాసంగి సీజన్లో అందుబాటులో ఉండే సాగునీటి వసతికి అనుగుణంగా అధిక దిగుబడిని అందించే పంటలను, మేలు రకానికి చెందిన వంగడాలను విత్తుకోవాలని హితవు పలికారు.ఎలాంటి సందేహాలు ఉన్నా వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తల సలహాలు,సూచనలు తీసుకోవాలని,అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.కలెక్టర్ వెంట మెప్మా పీ.డీ రాజేందర్,కేంద్రం నిర్వాహకులు,సంబంధిత అధికారులు ఉన్నారు.

## బస్సు అదుపుతప్పింది... పిల్లలు క్షేమం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా, తాడ్వాయి మండలం, చిట్యాల గ్రామానికి చెందిన నందస్ పాఠశాల కు చెందిన బస్సు లో విద్యార్థులను తీసుకు వెళ్లడానికి వెళ్లిన నందాస్ ప్రైవేటు స్కూల్ బస్ తిరుగు ప్రయాణంలో చిట్యాల గ్రామ శివారులో తాడ్వాయి రోడ్డు లో అదుపు తప్పిందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. తమ పిల్లలకు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా బయటికి వచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.ప్రైవేట్ పాఠశాల ల పై అధికారులు చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆర్టిఏ అధికారులు బస్సులు సరి అనేది రితిలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఇకనైనా స్కూల్ యాజమాన్యాలు పర్ఫెక్ట్ డ్రైవర్లను నియమించిబస్సులను నడపాలని సూచిస్తున్నారు.

## ప్రైవేట్ అంబులెన్స్ బోల్తా డ్రైవర్ కు స్వల్ప గాయాలు.

**సూర్య ఎడపల్లి**




ఎడపల్లి మండలం ఎంఎస్సీ పారం గ్రామం నిజామాబాద్ బోధన్ ప్రధాన రహదారి మూలమలుపు వద్ద ప్రైవేట్ అంబులెన్స్ బోల్తా పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాదు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పేషెంట్ ను వదిలి తిరిగి బోధన్ కు వస్తున్న క్రమంలో ఎమ్మెస్సీ ఫారం ప్రధాన రహదారిపై మూలమల్పు వద్ద అదుపుతప్పి బోల్తాపడడంతో, డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయినాయి.పెను ప్రమాదం నుండి బయటపడ్డాడు.అంబులెన్స్ లో డ్రైవర్ ఒక్కడే ఉండడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అన్నారు.

## ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సూర్య- బిక్కనూర్**



నిర్మల్ జిల్లా బాసర ట్రిబుల్ ఐటీ లో స్వాతి అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన ఘటనకు నిరసనగా, విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని, ట్రిబుల్ ఐటీ వద్ద ఏబీవీపీ నాయకులపై దాడులకు పాల్పడ్డ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాసరకు బయలుదేరిన ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు గంధం సంజయ్ ను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమందిని అరెస్టు చేసిన బాసర ట్రిబుల్ ఐటీ ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు

## కుటుంబ సర్వే వివరాలను తప్పులు లేకుండా ఆన్లైన్ లో నమోదు చేయాలి

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య,లింగంపేట్**



కుటుంబ సమగ్ర సర్వే వివరాలను తప్పులకు తావివ్వకుండా ఆన్లైన్ లో పక్కాగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు.ఆయన శనివారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ కుటుంబ సర్వే ఫారంలోని ప్రశ్నవాలి ప్రకారం కుటుంబ సమాచారాన్ని పక్కాగా ఆన్లైన్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు.ఇప్పటివరకు మండలంలో కుటుంబ సర్వే ఎంత శాతం పూర్తయిందని తెలుసుకున్నారు.కుటుంబ సర్వే వివరాలను నమోదు చేయడం కోసం ఎన్ని సిస్టములు అందుబాటులో ఉన్నాయి.ఎన్ని కావాల్సిందని కంప్యూటర్ ఆపరేటర్ ఎంతమంది ఉన్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు.సర్వేకు సంబంధించిన ఫారాలను రికార్డులను పరిశీలించారు.వీరి వెంట ఎంపీడీవో నరేష్, తహసిల్దార్ నరేందర్,ఎంపీఓ మలహరి ఉన్నారు.

# ఆర్మూర్‌లో చీకటి శక్తుల ఆటలు సాగనివ్వను..

**(మొదటి పేజీ తరువాయి)**

కాలనీ శివారులో శనివారం ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. కొందరు వ్యక్తులు తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి గృహాలను నిర్మించే ప్రయత్నం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో కబ్జా జరిగిన స్థలాన్ని స్థానికులు, బిజెపి నాయకులతో కలిసి పరిశీలించి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొందరు అధికార పార్టీ ముసుగులో అధికారులను ప్రలోభ పెడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికి చూస్తున్నారనే సమాచారం మేరకు పరిశీలించడం జరిగిందన్నారు. కొన్ని కోట్ల విలువైన భూములను కబ్జా చేస్తే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని అన్నారు. అవినీతి పరుల విషయంలో అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏసిబి డైరెక్టర్ ను కలిసి తప్పుడు పనులు బయటకు తీస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల విషయంలో అధికారులకు స్పష్టమైన సూచనలు చేయడం జరిగిందని, వాటిని కాపాడి రక్షణ కల్పించే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. ప్రభుత్వ భూములు పేద ప్రజలకు చెందాల్సి ఉంటుందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, హాస్టల్స్, స్కూల్స్ స్థలాలు అవసరం ఉందన్నారు. పేదలు మధ్యతరగతి వాళ్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములను కాపాడుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేస్తానని చెప్పారు. ఎన్నికలు ఐన తెల్లవారి రోజే చెప్పాను దోపిడి దారుల ఆటలు సాగవని అలాంటి వారిని బ్రహ్మదేవుడు కూడా రక్షించ లేడని హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ రాజు, ఎమ్మార్వో గజానన్, బిజెపి నాయకులు కంచెట్టి గంగాధర్, జెస్సు అనిల్, ఆకుల శ్రీనివాస్, రాజేందర్ గౌడ్, దొండి ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీవారి స్నపన తిరుమంజనం

**(మొదటి పేజీ తరువాయి)**

తీసుకొని వచ్చి స్వామి వారి ఎదుట పంచ కలషములను అర్చకులు ప్రతిష్టింపజేశారు.పసుపు జలం గల కలశంతో, పంచ కలశములలోని జలంతో స్వామి వారిని స్నానమాచారింప జేశారు.ఈ స్వామి వారి స్నాన ప్రక్రియనే స్నపన తిరుమంజనం అని అంటారని అర్చకులు తెలిపారు. అనంతరం స్వామి వారి కళ్యాణ క్రతువులోని పసుపును దంచి స్వామి వారిపై, స్వామి పరివారం పై సమర్పించారు. పిమ్మట ఆ మంగళ ప్రధమైన హరిద్రాఘుత్రం ను భక్తులకు శుభం కలగాలని సంకల్పంతో అర్చకులు భక్తుల శిరస్సులపై చల్లారు. స్వామి వారి విశేషం కార్యక్రమంలో శ్రీభాగవత పారాయణంను అర్చకులు నిర్వహించారు.శ్రీభాగవతంను అర్చకులు పారాయణం చేస్తుండగా శ్రీ హరి యొక్క దివ్యఆయుధమైన శ్రీ సుదర్శన చక్రస్వామికి పుష్కరిణిలో స్నానమాచారింప జేశారు. స్వామి వారికి నిర్వహించిన అరిద్రాభిషేకం జలంను, సుదర్శన చక్ర స్వామిని స్నానమాచారింప జేసిన దివ్య జలమును భక్తులపై అర్చకులు చల్లారు.ఈ స్వామి క్రతువు అనంతరం అర్చకులు విశేషమైన పుష్ప యాగంను నిర్వహించారు. ఈ రోజు చుట్టూ లంబాడా గిరిజనులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవం విశేషం.

## వైద్యుల నిర్లక్ష్యంతో ఓ పసికందు మృతి

**(మొదటి పేజీ తరువాయి)**

మగబిడ్డ జన్మించగా రెండో కాన్పు కోసం శనివారం జిల్లా ఆస్పత్రికి వచ్చారు. అయితే వైద్యులు సాధారణ ప్రసవం కోసం ప్రయత్నిస్తుంటే మొదటి కాన్పు ఆపరేషన్ అయిందని, ఇప్పుడు కూడా ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులు కోరారు. అయినా వైద్యులు వినిపించుకోలేదు. సుమారు రెండు గంటల పాటు సాధారణ ప్రసవం కోసం ప్రయత్నించగా ఫలించలేదు. దాంతో ఆపరేషన్ చేసి మృతశిశువును కుటుంబ సభ్యులకు అప్పగించడంతో వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## దైనందిన జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ కు స్విమ్మింగ్ పూల్ మంజూరు చేయించేందుకు జిల్లా యంత్రాంగం తరపున ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ను కోరగా జిల్లా పాలనాధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా టీజీవోల సంఘం అధ్యక్షుడు అలుక కిషన్, ఆఫీసర్స్ క్లబ్ ప్రతినిధులు వెంకటరమణ, గంగాకిషన్, భక్తవత్సలం, రాంకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## - జిల్లాలో 66 పరీక్ష కేంద్రాలు, 19941 మంది అభ్యర్థులు

**సూర్య, నిజామాబాద్**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 17,18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. 17న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, మరుసటి రోజు 18వ తేదీన ఉదయం సెషన్ లో పరీక్ష ఉంటుందని వివరించారు. జిల్లాలో మొత్తం 19941 మంది అభ్యర్థులకు గాను మొత్తం 66 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాయని అన్నారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా ప్రతి మూడు కేంద్రాలకు ఒకరు చొప్పున 22మంది ఫ్లయింగ్ స్క్వాడ్ లు, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణ జరుపుతాయన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, అనంతరం గేట్లు మూసివేస్తారని, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదనిన్నారు. పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా, సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.

ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి : ఆర్మూర్ మార్గంలో అడవి మామిడిపల్లి వద్ద ఆర్ యూబీ నిర్మాణం పనులు కొనసాగుతున్న దృష్ట్యా గ్రూప్ -3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ, హనుమంతు సూచించారు. అడవి మామిడిపల్లి వద్ద ఆర్.యు.బీ పనులు జరుగుత ున్నందున నవంబర్ 10వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు నెల రోజుల పాటు నిజామాబాద్ – ఆర్మూర్ మార్గంలో వాహనాల రాకపోకలను దారిమళ్లించడం జరిగిందని గుర్తు చేశారు.

## కనీస సౌకర్యాలు కల్పించాలని ధర్నా

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామంలో నిరుపేదలు పోరాడి సాధించుకుని నివాసముంటున్న మల్లు స్వరాజ్యం కాలనీలో రెండు సంవత్సరాలుగా విద్యుత్ సౌకర్యం లేక అండాకారంలో ఉంటున్నారని, కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త నరసింహులు మాట్లాడుతూ నిరుపేద గృహాలకు విద్యుత్ మీటర్లు, ఇంటి నంబర్లు కేటాయించాలని వినతి పత్రం లో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భూసాధన సమితి సభ్యులు నారా బోయిన అర్జున్,నీరుడి బాలరాజ్,పేరం నర్సవ్వ, జంగం సావిత్రి,నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## సమయానికి సర్వేను పూర్తి చేయాలి: ఎంపీడీవో

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ఈనెల 19వ తేదీ వరకు 100% పూర్తి చేయాలని,ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర సర్వేపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 65% సర్వే పూర్తయిందని, మరో మూడు రోజుల్లో ప్రతి ఇంటిని సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రోజా, ఇరిగేషన్ డి.ఈ ఆనందం, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచాలి

### - డి సి ఈ ఓ

**సూర్య రెంజల్ :**



రాబోయే పదవ తరగతి పరీక్షల్లో పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచాలని డీ సీ ఈ ఓ భాగ్య శ్రీ అన్నారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులలోని విద్యార్థులతో మాట్లాడారు, కిచెన్ షెడ్ లోని ఉన్నటువంటి కూరగాయల పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం రిజిస్టర్లను సంబంధించిన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు ప్రభుత్వ అందిస్తున్న మెను ప్రకారం భోజనం అందించాలని అన్నారు. ప్రతి తరగతిలో విద్యార్థుల యొక్క హాజరు శాతాన్ని నమోదు చేస్తూ, పరీక్షల సమయంలో వారికి మంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే విధంగా విద్య బోధన చేపట్టాలన్నారు. ఆమె వెంట కస్తూర్బా ప్రిన్సిపాల్ శ్యామల, అకౌంటెంట్ సుజాత, ఉపాధ్యాయురాలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్వామీజీ పాదయాత్రలో భక్తులకు పండ్లు,మజ్జిగ వితరణ

**సూర్య రెంజల్ :**



మండలంలోని సాటాపూర్ గ్రామ శివారులో మల్లారం ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ చేపట్టినటువంటి త్రివేణి సంగమ గోదావరి పరివాహక సందర్శన పాదయాత్రలో భక్తుల సౌకర్యార్థం మేరకు లక్ష్మణ్ గౌడ్, నాగలక్ష్మిల దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు, మజ్జిగ, తాగునీటి అందజేశారు. స్వామీజీ పాదయాత్ర చేపడుతుండగా మార్గమధ్యంలో ఆయనకు పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భజన భక్తులు, మహిళలు, యువతులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా వస్తువుల అందజేత

**సూర్య రెంజల్ :**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కాంగ్రెస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి గైని కిరణ్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు క్రీడా వస్తువులను అందజేశారు. శనివారం విద్యార్థులకు విద్యతోపాటు, క్రీడలు కూడా అవసరం కావడంతో వారి సౌకర్యం మేరకు క్రీడా వస్తువులను అందించినట్లు తెలిపారు. సందర్భంగా విద్యార్థులు ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు కార్తీక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, డైరెక్టర్ శీను, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెంకట్, కాంగ్రెస్ నాయకులు హన్మ%శీ%డ్లు, సమీ, సాయిలు, షబ్బీర్, శివ, సల్మాన్, శ్రీకాంత్, భూమేష్, శరత్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య మాక్లూర్**



మండలంలోని మాణిక్ భండారు,బోర్గం(కే) గ్రామాలలో బాధిత కుటుంబాలను శనివారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ పరామర్శించారు. బోర్గం(కే) లో బీజేపి కార్యకర్త దేశెట్టి రవి,మహేష్,కుటుంబాలను మాణిక్ భండారు లో బీజేపి కార్యకర్త నూనె సందీప్,ఆకుల సతీష్ కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్,మాజీ ఎంపీటీసీ ఒడ్డేన్న,బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం

**సూర్య బీబీపేట్**

మండల కేంద్రంలోని ( టి. ఎస్. ఎన్. ఆర్ ) జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శనివారం నాడు కెనరా బ్యాంక్ వారి సహకారంతో లక్షా యాభై వేల వ్యయంతో పన్నెండు కంప్యూటర్ల తో ఏర్పాటు చేసిన ల్యాబ్ ను ప్రముఖ పారిశ్రామిక వేత్త ,పాఠశాల భవన నిర్మాత తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి శనివారం ప్రారంభించారు .పాఠశాల పూర్వ విద్యార్థి చింతకింది కళాకార్ ప్రోత్సాహంతో ( సి. ఎస్ .ఆర్ ) కెనరా బ్యాంక్ నిధుల ద్వారా కంప్యూటర్లు ఏర్పాటు చేయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి పాఠశాల భవన నిర్మాత సుభాష్ రెడ్డి ,పూర్వ విద్యార్థి కళాకర్ లను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రా రెడ్డి ,బ్యాంక్ డివిజనల్ మేనేజర్ యోగేష్ చౌరస్తా ,దోమకొండ బ్యాంక్ మేనేజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద రాజకీయాలు మానుకోవాలి

**సూర్య,భీమ్‌గల్**



దేవాలయాల వద్ద రాజకీయం చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సూచించారు. ఈ నెల 15న భీంగల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం సందర్భంగా జరిగిన ట్రాఫిక్ ఇబ్బందులను కాంగ్రెస్ కుట్ర అని ఎమ్మెల్యే ఆరోపణ చేయడాన్ని ఆయన ఖండించారు. వాస్తవానికి రథోత్సవానికి భక్తులు అధికంగా రావడం, కొంత మంది భక్తులు రథోత్సవాన్ని చూడాలనే తొందరలో వాహనాలను రోడ్డుకి ఇరువైపులా నిలపడం ద్వారా, మరో ముగ్గురు రాంగ్ రూట్లో రావడం ద్వారా రద్దీకి కారణమైందని అన్నారు . రథోత్సవ సమయంలో పోలీసులు ఎక్కువ మంది పైకి వెళ్లడం వల్ల కింద ఈ సమస్య వచ్చిందని భావిస్తున్నామని తెలిపారు. కానీ కాంగ్రెస్ నాయకులను పంపి ప్రశాంత్ రెడ్డిని మాత్రమే ఆపారు అని భగవంతుని దగ్గర వుంది మాట్లాడటం తగదన్నారు. వాస్తవానికి టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్, తను, ముత్యాల సునిల్ కుమార్ మేము కూడా దాదాపు 2 కిలోమీటర్లు నడిచి వెళ్లామని ప్రశాంత్ రెడ్డి తెల్సుకుంటే బాగుంటుందని పేర్కొన్నారు . దేవుని కోసం మనం వెళ్ళాలి కానీ మన కోసం దేవుడు ఆగదని ప్రశాంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. ప్రశాంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలో పస లేదు, బహుశా అధికారం కోల్పోయిన తర్వాత వచ్చిన మొదటి జాతర కావున ప్రశాంత్ రెడ్డికి దర్పం లేకపోవడంతో ఇబ్బంది పడ్డరేమోనని తెలిపారు. భవిష్యత్తులో కూడా మీకు ఇదే ఇబ్బంది వుంటుంది రాబోయే 4 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం వుంటుంది కావున మీకు ఈ సమస్య తప్పదు. ఆలయాల వద్ద రాజకీయాలు మాట్లాడి ప్రశాంత్ రెడ్డి తన విలువలు తగ్గించుకోవద్దని, భవిష్యత్తులో అయిన ఆలయాల వద్ద వాస్తవాలు మాట్లాడాలని సూచిస్తున్నామని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం చేంగల్ మాజీ సర్పంచ్ కట్కం గంగారెడ్డి , బడా భీమ్‌గల్ గ్రామ బి. ఆర్.ఎస్ అధ్యక్షుడు రాగుల మోహన్ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టిని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చేరిన వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కన్నె సురేందర్, వసంత్, జీవన్, కన్నె సురేందర్, కుంట రమేష్, జేజే నర్సయ్య అనంత్ రావు కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలనీవాసుల సమస్యలు మొర

### - స్పందించిన చైర్మన్ పద్మ శ్రీకాంత్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపాలిటీలోని ఏడో వార్డు లోని సమస్యలను మాజీ వార్డు సభ్యులు ప్యాలాల రాములు ఆధ్వర్యం లో ఏడవ వార్డు ప్రజలను వెంట తీసుకొని శనివారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ వద్దకు వార్డు సమస్యలు చైర్మన్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే స్పందించిన చైర్మన్ పద్మ శ్రీకాంత్ వారితో కలిసి ఏడవ వార్డుకు స్వయంగా అక్కడి చేరుకొని సమస్యలను అడిగి తెలుసుకొని చాలా సమస్యలు వార్డులో ఉన్నాయని గుర్తించి త్వరలోనే సమస్య లను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్ళి ఆయన సహకారంతో వార్డు సమస్యలను తిరుస్తామని హామీ ఇచ్చారు

## ఉచిత అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలి...

**సూర్య, బీర్కూర్**



కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్ రెడ్డి చే అవగాహన సదస్సు నిర్వహించు చున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ అవగాహన సదస్సు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గ్రామపంచాయతీ ఆవర ణలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ శిబిరంలో పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు, తల్లిదండ్రులు తీసుకునే నిర్ణయాలను, అలాగే పిల్లలను బాల్యం నుండి ఎలా పెంచాలి, వారి చదువు మరియు భవిష్యత్తుపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కింగ్స్ యూత్ అధ్యక్షుడు విజయ్ జెట్టి తెలిపారు. అదేవిధంగా పిల్లల మానసిక స్థితి మరియు చరవానులకు, సోషల్ మీడియాకి దూరం ఉండి చదువుపై దృష్టి పెట్టే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు అదేవిధంగా బీర్కూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యూత్ సభ్యులు తెలిపారు.

# రాజ్యాధికారమే జెండా, ఎజెండాగా ముందుకు సాగాలి.

## - తెలంగాణలో రానున్నది బీసీల రాజ్యమే - బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్

**సూర్య, నిజామాబాద్ :**

రాజ్యాధికారమే జెండా, ఎజెండాగా బీసీలందరూ ఐక్యమత్యంగా ముందుకు సాగాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ పిలుపునిచ్చారు. బీసీల ఐక్యమత్యంతో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీసీల రాజ్యమేనని ఆయన స్పష్టం చేశారు. శనివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు పోరాడితే అగ్రవర్ణాలు అనివార్యంగా కుర్చీలు ఖాళీ చేయడం ఖాయమన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలదీ అవకాశవాద రాజకీయమేనని ఆయన దుయ్యబట్టారు. జాతీయ పార్టీలు ఓబీసీలను అమాయకులను చేసి మోసపూరిత విధానాలు




అనుసరిస్తున్నాయని ఆరోపించారు. సమాన వాట కోసం, హక్కుల కోసం, పార్టీ టిక్కెట్ల కోసం, సంక్షేమ పథకాల కోసంఏ పార్టీ కోసం ఎదురుచూసేది లేదన్నారు. చేయిచాచి అడిగేది లేదని, ఇక బరిగీసి కొట్లాడుడే బీసీల ముందున్న ఏకైక మార్గమని ఆయన అన్నారు. దేశ రాజకీయలను ప్రభావితం చేసే స్థాయికి బీసీ వర్గాలే నేడు కీలకంగా మారాయని స్పష్టం చేశారు. కులగణన చేయబోమని తెగేసి చెబుతున్నది ఒక్క పార్టీ అయితే అధికారంలో ఉన్నప్పుడు చేసినా ఆ కులగణన నివేదికను బయటపెట్టకుండా మోసం చేసి ఇప్పుడు మళ్లా చేస్తామంటూ మాట్లిడుతున్నది ఇంకో పార్టీగా అన్నారు. రాష్ట్రంలో కులగణనపై సరైన పర్యవేక్షణ అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీలంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో అన్ని మండల స్థాయిలో బీసీ కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీలలో రాజకీయ చైతన్యం తీసుకొస్తామన్నారు. లక్ష మందితో త్వరలో ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భగవద్గీతను తప్పనిసరిగా పఠించాలి

## - శ్రీ శ్రీ శ్రీ మల్లారం పిట్ల కృష్ణ మహారాజ్

**సూర్య రెంజల్ :**

హిందువులందరూ ధర్మం- సత్యం వైపు నడవాలంటే ప్రతి ఒక్కరూ భగవద్గీతను తప్పనిసరిగా పఠించాలని శ్రీశ్రీశ్రీ మల్లారం పిట్ల కృష్ణ మహారాజ్ అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది ఒడ్డున కార్తీక మాస పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకోని గోదావరి నదిలో స్నానాన్ని ఆచరించి, మహా శివుడికి రుద్రాభిషేకం చేపట్టారు. నిజామాబాద్ మండలంలోని మల్లారం నుండి రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమం వరకు పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు హిందూ ధర్మం- సత్యం వైపు నడవాలంటే భగవద్గీతను తప్పనిసరిగా



చదవాలన్నారు. తల్లిదండ్రులను, గురువులను, గోమాతను తప్పనిసరిగా పూజించాలన్నారు. పాశ్చాత్య సంస్కృతులను విడనాడాలన్నారు. భారతదేశము యొక్క ముఖ్యమైనటువంటి గోమాతను, గోదావరి మాతను పూజించి, సంస్కృతి సంప్రదాయాలను ఆచరించాలన్నారు. హిందువుల వేద సంపద అమూల్యమైనది. కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచి వస్తున్న వేదాలను చెప్పబడిన వాటిగా, గుర్తుంచుకోబడిన వాటిగా విభజించవచ్చు. ఈ వేదాలు వేదాంత శాస్త్రం, తత్వ శాస్త్రం, పురాణాలు, ధర్మాన్ని ఆచరించడానికి కావలసిన లోతైన జ్ఞానాన్ని విశదీకరిస్తాయి. సాంప్రదాయం ప్రకారం వేదాలు, ఉపనిషత్తులు అతి పురాతనమైనవి, ముఖ్యమైనవి, ప్రామాణికమైనవి. ఇంకా తంత్రాలు, ఆగమాలు, పురాణాలు, మహా కావ్యాలైనటువంటి రామాయణం, మహాభారతం కూడా ముఖ్యమైనవే. భగవద్గీత అన్ని వేదాల సారాంశముగా భావించబడుతోంది. ఈ కార్యక్రమంలో సీతారాం త్యాగి మహారాజ్, ఆర్ఎస్ఎస్ నిర్వాకులు, ఆలయ కమిటీ నిర్వాకులు, భజన భక్తులు, మహిళలు, యువతి, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో మూడు దుకాణాల షెట్టార్లు పగులగొట్టి చోరీ చేసిన దుండగులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో , తాళం వేసి ఉన్న షట్టర్లలో గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడిన ఘటన, ఎల్లారెడ్డి పట్టణంలో చోటుచేసుకుంది. ఎల్లారెడ్డి పట్టణంలోని టీఎన్జీవోఎస్ కాంప్లెక్స్ లో గల మూడు దుకాణాల సెట్టర్ తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జా మహేష్ కథనం ప్రకారం వివరాళ్ళు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి పట్టణంలోని టీఎన్జీవోస్ కాంప్లెక్స్ లో గల బిర్యాని హెూటల్ యజమాని శుక్రవారం రాత్రి తాళం వేసి ఇంటికి వెళ్లారు. శనివారం ఉదయం వచ్చి చూడగా షట్టర్లు వరుస గా మూడు దుకాణాల చెందిన వి తాళాలు పగలగొట్టి షెట్టర్ తెరుచుకొని ఉన్నట్లు గ్రహించి న యజమాని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయిల్ షాపులో ఆయిల్ డబ్బాలు చోరీకి గురైనట్లు పెయింటింగ్ గోదాంలో రంగు డబ్బాలు చోరీకి గురి అయినట్లు ఆ దుకాణాల యజమానులు తెలిపారు. హెూటల్లో ఐదువేల నగదు కంప్యూటర్ షాప్ లో 15 లీటర్ల ఆయిల్ డబ్బాలు, పెయింట్ గోదాములో యాభై వేల విలువ గల రంగు డబ్బాలను దుండగులు ఎత్తికెళ్ళినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు. సీసీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే దొంగలను పట్టుకుని తీరుతామని ఆయన తెలిపారు.

## శ్రీనగరేశ్వర ఆలయానికి విరాళం అందజేత

**సూర్య, బీర్కూర్**



బీర్కూరు మండలంలో నూతనంగా నిర్మించి నటువంటి నగరేశ్వర ఆలయ అభివృద్ధికి శనివారం రోజు ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గుప్తా 11,116 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గుప్త కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంతోష్ గుప్తా, దారం నాగరాజు, కొట్టూరి సాయి స్వరూప్, కొట్టూరి ప్రవీణ్, కొట్టూరి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో ప్రతి మహిళ, మహిళ సంఘంలో చేరాలి

**సూర్య కమ్మర్పల్లి**



రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న సందం ్భంగా చేపడుతున్న వార్షికోత్స వాల్లో భాగంగా ఐకెపి ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల్లో ప్రతి ఒక్క మహిళ చేరేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచా యతీరాజ్ శాఖల మంత్రి సీతక్క సూచనలతో ఐకెపి ఆధ్వర్యంలో ప్రత్యే క కార్యక్రమం నిర్వహిస్తున్నాట్లు ఏపిఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమ్మ ర్పల్లి మండలం కోనాసమందర్ గ్రామంలో డ్వాక్రా సంఘంలోకి చేరుతున్న మహిళలను ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా బొట్టు పెట్టి ఆహ్వానించినట్లు ఐకెపి మండల ఎపిఎం తెలిపారు. 18 సంవత్సరాల నుండి మరియు వివాహితురాలైన లేదా ఒంటరి స్త్రీగా ఉన్న ప్రతి ఒక్క మహిళ విధిగా మహిళా సంఘం లో చేరాలని ఏపిఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా శని వారం మండలంలోని కోనాసముందర్ గ్రామంలో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, ఐకెపి సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి మహిళలు సంఘాల్లో చేరాలని ప్రచారం నిర్వహించారు.సంఘాల్లో చేరిన మహిళలకు 2లక్షల వరకు ఉచిత భీమా, 20లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయం ఇంకా భవిష్యత్తులో అనేక సౌకర్యాలు ఉంటాయని కావున ప్రతి మహిళలు తప్పకుండ మహిళలు సంఘంలో చేరాలని ఏపియం మాట్లాడటం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఏపియంతో పాటు గ్రామ ఐకేపీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జిల్లా వికలాంగులకుఆటల పోటీలు

**సూర్య కామారెడ్డి**



శనివారం మహిళా పిల్లల,వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం లో భాగంగా వికలాంగులకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్(రెవిన్యూ) వి.విక్టర్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వికలాంగులు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, కార్యాలయ సిబ్బంది వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -3 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి...

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలోని స్థానికసాందీపని కళాశాలలో గ్రూప్ 3 ఎగ్జామినేషన్ సెంటర్ గా పడినం దున సందీపని డిగ్రీ కళాశాలలో చీఫ్ సూపరిడెంట్ సాయిబాబా ఆధ్వ ర్యంలో హాల్ టికెట్ల నంబర్లు వేయడం జరిగిందని రేపటికి గ్రూప్ 3 పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. హాల్ టికెట్ నెంబర్లు వేస్తున్న సిబ్బంది. సూచనలు ఇస్తున్న సాందీపని డిగ్రీ కళాశాల చీఫ్ సూపరిడెంట్ సాయిబాబా ఆధ్వర్యంలో పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## లోక కళ్యాణార్థం కొరకు త్రివేణి సంగమానికి పాదయాత్ర

**సూర్య ఎడపల్లి**



లోక కళ్యాణార్థం కొరకు లింగేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ మల్లారం నుండి కందకుర్తి త్రివేణి సంగమానికి,ప్రతి సంవత్సరం కార్తీక మాసం పురస్కరిం చుకొని పాదయాత్ర చేపడుతున్నట్లు శనివారం భక్తులను ఉద్దేశించి ప్రవ చనం గావించారు. ఈ సందర్భంగా పిట్ల కృష్ణ మాహారాజ్ మాట్లాడుతూ ఎడపల్లి మంగళ్ పాడుకు చెందిన భక్త బృందం అభ్యర్థన మేరకు, ఎడపల్లిలో పాదయాత్రలో భాగంగా భక్తులకు ప్రవచనం చేస్తూ, కార్తీక మాసం సందర్భంగా నదీ స్నానం చేస్తే రోగాలు, దరిద్రము,పోయి ఆరోగ్యం, సుఖసంతోషాలు దక్కుతాయని అన్నారు. కార్తీకమాసము శివకేశవులకు ఎంతో శ్రేష్టమైనదని ఆయన అన్నారు అనంతరం భక్త బృందంతో కందకుర్తిలో గల త్రివేణి సంగమానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలోభక్త బృందము తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక రంగ నాల్గవ మహాసభ పోస్టర్లు ఆవిష్కరించిన కుశలకంటి సాయిలు.

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని మౌలాన్ ఖేడ్ గ్రామపంచాయతీ ఆవరణలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కమల ఐలన్న గారి ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షుడు కుసులకంటి సాయిలు భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా నాల్గవ మహాసభ పోస్టర్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా కుశలకంటి సాయిలు ,ప్రధాన కార్యదర్శి గుట్ట మీది బాలురాజ్ లు మాట్లాడుతూ ఈనెల18 న కామారెడ్డి పట్టణ కేంద్రంలోని తాహిర్ గార్డెన్లో జిల్లా నాల్గవ మహాసభ నిర్వహించడం జరుగుతున్నదనీ తెలిపారు ఈ సమావేశానికి ప్రతి కార్మికుడు ఆ రోజు పని మానేసి సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో,పి హనుమంతు,కే రమేష్ పి రాజు, పి,మైపాల్ పి చంద్రశేఖర్, యు సతీష్ తో పాటు తదితర సభ్యులు పాల్గొన్నారు

## కామారెడ్డి జిల్లాలో 110గ్రాముల గంజాయి స్వాధీనం

### - ముగ్గురు అరెస్ట్ మూడు సెల్‌లిఫోన్లు ఒక బైక్ స్వాధినం

### - దేవునిపల్లి ఎస్ హెచ్ ఓ రాజు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రం పరిధిలోని టేకిరియాల గ్రామ శివారులో శనివారం 44వ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ముగ్గురు అనుమానాస్పద వ్యక్తులు పట్టుబడ్డారు. వారిని విచారించగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం కు చెందిన వ్యక్తులుగా గుర్తించినట్లు దేవునిపల్లి ఎస్ఐ రాజు తెలిపారు. వారి వద్ద నుంచి 110 గ్రాముల ఎండు గంజాయి మూడు సెల్ఫోన్ ఒక బైకు 704 సీజ్ చేయడం జరిగింది అని తెలిపారు. గంజాయిని విక్రయించేందుకు వస్తుండగా పట్టుబడినట్లు తెలిసింది. ఎన్ డి పి ఎస్ యాక్ట్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గోదావరి నదికి మహా హారతి

**సూర్య రెంజల్ :**



కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి మహా హారతిని కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం శ్రీశ్రీశ్రీ మల్లారం పిట్ల కృష్ణా మహారాజ్ స్వామీజీ పాదయాత్రను చేపట్టి త్రివేణి సంగమ గోదావరి కి చేరుకొని స్నానాని, ఆచరించి మహా శివునికి రుద్రాభిషేకం చేపట్టి, గంగా మాతకు మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గత మూడు సంవత్సరాల నుండి మల్లారం నుండి వివిధ గ్రామాల మీదుగా త్రివేణి సంగమానికి చేరుకొని మహా హారతి కార్యక్రమాన్ని కార్తీక మాసంలోని కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహా హారతి కార్యక్రమాన్ని చేపట్టారు.గోదావరి, గోమాతను తన తల్లిదండ్రులతో పాటు పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో కందకుర్తి ఆశ్రమ వ్యవస్థాపకులు సీతారాం త్యాగి మహరాజ్, ఆర్ఎస్ఎస్ నిర్వాకులు, ఆలయ కమిటీ నిర్వాహకలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.